TGTEL/26/A0372

మన మహాతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 99 గురువారం, మే 07, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

హైదరాబాద్ మెట్రో

రెండో దశకు అనుమతులు ఇవ్వండి

- కేంద్రమంత్రిని కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- మెట్రో రెండో దశకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని సీఎం విజ్ఞప్తి
- మెట్రోను రాష్ట్ర ప్రభుత్వ తీసుకున్నట్లు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లిన సీఎం
- మెట్రో రెండో దశ డీపీఆర్‌ను వెంటనే ఆమోదించండి

హైదరాబాద్ : హైదరాబాద్ మెట్రో రెండో దశకు త్వరగా ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో అరగంట పాటు భేటీ అయ్యారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు-ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను ఫేజ్-3 కింద చేపట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే డీపీఆర్ సమర్పించాం : హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం తెలపాలని కేంద్ర పట్టణ వ్యవహారాలశాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్-2 సమగ్ర ప్రణాళికను రూపొందించి ఇప్పటికే డీపీఆర్ సమర్పించినట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. దిల్లీలో కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ మెట్రో ఫేజ్- రెండో దశ, మెట్రో ఫేజ్-3పై చర్చించారు.ఇప్పటికే మొదటి దశను స్వాధీనం చేసుకున్నాం : వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రో సేవలను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి దృష్టికి రేవంత్ తీసుకెళ్లారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2, ఫేజ్-3 విస్తరణ సజావుగా సాగే ఉద్దేశంతోనే మెట్రో ఫేజ్-మొదటి దశను ఎల్ అండ్ టీ, హెచ్ఎంఆర్ఎల్‌ని రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని కేంద్ర మంత్రి ఖట్టర్‌కి వివరించారు. ప్రస్తుతం ఫేజ్-1 ప్రభుత్వం పరి ధిలో ఉండడంతో ఫేజ్-2, ఫేజ్-3 విస్తరణ సులువు అవు తుందని గుర్తుచేశారు. జాయిం ట్ వెంచర్‌గా చేపట్టాలి : హైదరాబాద్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్ విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2లో ఏడు కారిడార్లతో 122.9 కిలో మీటర్ల మేర విస్తరణకు రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర డీపీఆర్‌ను సమర్పించినట్లు సీఎం తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని ఖట్టర్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో కేంద్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి కె. శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్.వి.ఎస్.రెడ్డి, దిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్?తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి

నిదర్శనం

హైదరాబాద్, మే06: కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు.' రైతులను బీఆర్ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. బీఆర్ఎస్ హయాంలో పూర్తి రుణమాఫీ జరగలేదు. నాలుగు విడతలతో రైతులను ఇబ్బం దులకు గురిచేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదు. కానీ, ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చింది. కేసీఆర్ పంట బోనస్ హామీ నెరవేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం పంటలకు బోనస్ ఇస్తోంది. రైతు బంధు నిధుల్లో బీఆర్ఎస్ తీవ్ర జాప్యం చేసింది. మా ప్రభుత్వం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు విడుదల చేసింది' అని మంత్రి సీతక్క తెలిపారు.'ఫామ్ హౌస్ పాలనలో రైతులు నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం కట్టుబడి పనిచేస్తోంది. ప్రజల్లో తిరుగుతున్నాం.. ఫారిన్ టూర్లలో కాదు. సమ్మక్క-సారలమ్మ ఆలయంపై కేటీఆర్ అసత్య ఆరోపణలు చేశారు. కమిషన్ల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలి. లేకుంటే అదే బుద్ధి చెప్తారు' అని సీతక్క వెల్లడించారు.

బీజేపీ నెక్స్ట్ టార్గెట్ తెలంగాణే

- దేశంలో కుటుంబపాలనకు కాలం చెల్లింది
- తమిళనాడు ఎన్నికలు దేశ రాజకీయాలకు కనువిప్పు
- రెండేళ్లకే రేవంత్‌రెడ్డిపై వ్యతిరేకత
- మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్

గజ్వేల్(సిద్దిపేట): బెంగాల్‌లో బీజేపీ విజయం సాధించిందని... నెక్స్ట్ టార్గెట్ తెలంగాణే అని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. ఈ నెల 10న ప్రధానమంత్రి మోదీ సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న బహిరంగ సభ నేపథ్యంలో సిద్దిపేట జిల్లా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీలో బుధవారం నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో నిర్వహించిన ఐదు రాష్ట్రాల ఎన్నికలతో కుటుంబ పాలనకు కాలం చెల్లిందని నిరూపించాయని, బెంగాల్, తమిళనాడులలో కుటుంబ పార్టీలను ప్రజలు ఇంటికి పంపించారన్నారు.చరిత్ర నిర్మాతలు ప్రజలేనని, ప్రజలు అనుకుంటే ప్రళయాన్ని సృష్టించగలరని, ముఖ్యమంత్రులను, మంత్రులను ఓడించి, ఆటోడ్రైవర్‌ను గెలిపించారంటే ప్రజలను తక్కువగా అంచనా వేయవద్దన్నారు. తమిళనాడు ఎన్నికలతో డబ్బులతో ఏదైనా సాధించగలమని భావించే కుటుంబ పార్టీలు బుద్ధి తెచ్చుకోవాలని, అధికారం, అహంకారం, దౌర్జన్యం, బెదిరింపులు, గుండాయిజం, రౌడీయిజం ఎప్పుడూ పనిచేయవని, కేసీఆర్‌ను, మమతా బెనర్జీని అందుకే ప్రజలు ఓడించారని అన్నారు. బెంగాల్‌లో 293 సీట్లలో 206 సీట్లను బీజేపీకి ఇచ్చి సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని, 15ఏళ్లు సీఎంగా పనిచేసిన మమత ఓడిపోవడం, పార్టీ నిర్మాణం లేకుండా, సంస్థాగత నాయకులు, డబ్బులు, పరపతి లేకుండా పోటీచేసిన విజయ్ గెలుపొందడంతోనైనా నాయకులు అర్థం చేసుకోవాలన్నారు.నాడు ఎన్టీఆర్, నేడు విజయ్ ప్రభంజనం సృష్టించారని, సామాన్యులను సైతం గెలిపించి ప్రజలు తమ సత్తాచాటారని కొనియాడారు. తెలంగాణలో రెండేళ్లలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజలు శాపనార్థాలు పెడుతున్నారని, రిటైర్మెంట్ ఉద్యోగుల బెనిఫిట్స్ ఇవ్వడం లేదని, ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. రేవంత్ ప్రభుత్వం నిష్క్రియా పర్వతంగా ఉందని, కాంట్రాక్టర్లు బిల్లులు ఇవ్వకపోవడంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. 50ఏళ్లుగా తెలంగాణ బీజేపీ నాయకులు సంబరాల కోసం ఎదురు చూస్తున్నారని,సంబరాలు చేసుకునే సమయం దగ్గర్లోనే ఉందన్నారు. మోదీ సభకు సిద్దిపేట జిల్లా నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని, ఏడు వేల కోట్ల అభివృద్ధి పనులను ప్రజలకు అంకితం చేయనున్నారని, రూ.35వేల కోట్లతో వేయనున్న రీజనల్ రింగ్‌రోడ్డుకు ఆమోదం తెలిపారని చెప్పారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్, నాయకులు కప్పర ప్రసాద్, గాడిపల్లి భాస్కర్, సింగం సత్తయ్య, రాంరెడ్డి, జశ్వంత్‌రెడ్డి, పేర్ల శ్రీనివాస్, నందన్‌గౌడ్, మల్లేశ్, అశోక్‌గౌడ్, మనోహర్‌యాదవ్, అశోక్‌యాదవ్ పాల్గొన్నారు.

హైదరాబాద్‌లోనే అంతర్జాతీయ ప్రమాణాలతో రీహాబిలిటేషన్ సెంటర్

హైదరాబాద్ : వైద్య రంగంలో ఒక విప్లవాత్మక అడుగు పడింది. హైదరాబాద్ వైద్య చరిత్రలో ఇదొక మైలురాయిగా నిలిచిపోతుందని వైద్య నిపుణులు అభిప్రాయపడుతు ఓన్నారు. సాధారణం గా శస్త్రచికిత్స లేదా తీవ్రమైన అనారోగ్యం తర్వాత రోగి కోలుకోవడానికి సరైన పర్యవేక్షణ, ఫిజియోథెరపీ, మానసికంగా మద్దతు తెలపడం అవసరం. ఇప్పటివరకు హైదరాబాద్‌లో అత్యాధునిక మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు ఉన్నప్పటికీ, పూర్తిస్థాయిలో పోస్ట్ ఆపరేటివ్ కేర్ లేదా లాంగ్ టర్మ్ రిహాబిలిటేషన్ అందించే ప్రత్యేక కేంద్రాల కొరత ఉండేది. ఈ లోటును తీరుస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో ఓ పునరావాస కేంద్రం (రీహాబిలిటేషన్ సెంటర్) రూపుదిద్దుకుంది. గతంలో వెన్నెముక గాయాలు పక్షవాతం, లేదా తీవ్రమైన మెదడు సంబంధిత సమస్యలతో బాధపడే రోగులు దీర్ఘకాలిక చికిత్స కోసం కేరళ, బెంగళూరు లేదా విదేశాలకు వెళ్లాల్సి వచ్చేది.

రైతు డిక్లరేషన్

అమలుపై కేటీఆర్ విమర్శల దాడి.

వరంగల్ : వరంగల్‌లో జరిగిన 'రైతు సంగ్రామ సదస్సు'లో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఎన్నికల సమయంలో రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ సామాన్య రైతులను నయవంచనకు గురిచేసిందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన 34 హామీలను నమ్మి రైతులు ఓట్లు వేశారని, కానీ అధికారంలోకి వచ్చాక ఒక్క హామీని కూడా సరిగ్గా అమలు చేయలేదని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నిర్వహించిన రైతు మేళాను ఆయన 'దగా మేళా'గా అభివర్ణించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. రేవంత్ రెడ్డి ఒక 'రెగ్యులర్ సీఎం' కాదని, ఆయన ఒక 'రెన్యువల్ సీఎం' అని ఎద్దే వా చేశారు. ఢిల్లీకి ప్రతి నెలా కప్పం కడుతూ తన పదవిని కాపాడుకుంటున్నారని ఆరోపిం చారు. రైతుల సంక్షేమం కంటే రాహుల్ గాం ధీని ప్రసన్నం చేసుకోవడమే ప్రభుత్వానికి ముఖ్య ంగా మారిందని, అందుకే రైతు బంధు నిధులు ఆగిపోయాయని కేటీఆర్ విమర్శిం చారు. రేవంత్ రెడ్డి పేరులోని 'ఎ' అంటే 'ఎగవేత' అని, రుణమాఫీ వంటి హామీల నుంచి ప్రభుత్వం తప్పుకుంటోందని ఆయన ధ్వజమెత్తారు.రుణమాఫీ అంశంపై కేటీఆర్ ప్రభుత్వానికి బహిరంగ సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఏ ఊరికైనా వెళ్దామని, అక్కడ రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ జరిగిందని రైతులు చెబితే తాను తన పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ఈ ఛాలెంజ్‌ను స్వీకరించడానికి రేవంత్ రెడ్డి సిద్ధమా? లేక మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిద్ధమా? అని ఆయన ప్రశ్నించారు. చెడ్డీ గ్యాంగ్ కంటే కాంగ్రెస్ గ్యాంగ్ ప్రమాదకరమని, ప్రజలు ఈ మోసాలను గమనించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

తమిళనాడు సీఎంగా విజయ్

గవర్నర్‌కు 112 మంది ఎమ్మెల్యేల మద్దతు లేఖ!

చెన్నై: తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం మొదలైంది. తమిళ వెట్రి కళగం (ఎఖ) అధినేత విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు ముందడుగు వేశారు. బుధవారం సాయంత్రం చెన్నైలోని లోక్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను విజయ్ తన పార్టీ ముఖ్య నేతలతో కలిసి కలిశారు. తన వెనుక 112 మంది ఎమ్మెల్యేల బలం ఉందని తెలుపుతూ వారికి సంబంధించిన మద్దతు లేఖను గవర్నర్‌కు అందజేశారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు తమకు అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.మద్దతు లేఖతో పాటు తన కేబినెట్‌లో ఉండబోయే 20 మంది మంత్రుల జాబితాను కూడా విజయ్ గవర్నర్‌కు సమర్పించారు. తమిళనాడు అసెంబ్లీలో మొత్తం 234 సీట్లు ఉండగా, ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ 108 స్థానాల్లో విజయం సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించింది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మేజిక్ ఫిగర్‌కు కేవలం 10 సీట్ల దూరంలో నిలిచిన విజయ్‌కు, కాంగ్రెస్ పార్టీతో పాటు మరికొన్ని చిన్న పార్టీలు బేషరతుగా మద్దతు ప్రకటించాయి. దీంతో ఆయన బలం 112కి చేరింది.

ధాన్యం కొనుగోలుపై తప్పుడు

ప్రచారాలను నమ్మొద్దు

హైదరాబాద్, మే 06: ధాన్యం కొనుగోలు విషయంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తూ. రైతులను ఆందోళనకు గురిచేయడంపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు అంశంపై ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేస్తూ, రైతులను అయోమయానికి గురిచేయడానికి ప్రయత్నిస్తోందన్నారు మంత్రి ఉత్తమ్. తమ ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యాన్ని సేకరిస్తోందని, రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'మా ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తోంది. ఈ రబీలో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. దాదాపు 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. ఇందులో భాగంగా 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం 2.63 లక్షల టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం అకాల వర్షాలు, తీవ్రమైన ఎండల (హీట్ వేవ్) నుంచి ధాన్యాన్ని, రైతులను రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు, ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది' అని మంత్రి ఉత్తమ్ అన్నారు.

ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజు

నియంత్రణకు అథారిటీ ఏర్పాటు చేయాలి

హైదరాబాద్: విద్య ద్వారానే సమానత్వం, స్వేచ్ఛ సాధ్యమని టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత అన్నారు. నాణ్యమైన విద్య - ఫీజుల నియంత్రణ అనే అంశంపై ఆమె హైదరాబాద్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉచిత విద్య, వైద్యం భాద్యత ప్రభుత్వాలదే అనే నమ్మకం ప్రజల్లో ఉండాలన్నారు. ప్రైవేటు పాఠశాలలు, కార్పొరేట్ స్కూళ్లు ఫీజులు ఎంత పెంచినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంటామంటే కుదరదని హెచ్చరించారు. ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రి ఉండటం రాష్ట్రానికి దౌర్భాగ్యమైన పరిస్థితిగా మారిందన్నారు. 50 నుంచి 120 శాతం ఫీజులు పెరిగినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. పిల్లల చదువు బాధ్యత కేవలం తల్లిదండ్రులది మాత్రమే కాదని ప్రభుత్వ పాత్ర కూడా ఉండాలని గుర్తుచేశారు.ఫీజులపై పట్టించుకోమంటే కుదరదు : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అవతరించిన తర్వాత ఫీజుల నియంత్రణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం తిరుపతిరావు కమిషన్ వేసిందని కవిత తెలిపారు. ఆ కమిషన్ అధ్యయనం చేసి స్పష్టమైన నివేదికను కూడా ఇచ్చినట్లు గుర్తుచేశారు. కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో కేసీఆర్? సర్కార్ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని మండిపడ్డారు. గురుకులాలు ఏర్పాటు చేశామని ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోబోమంటే కుదరదని తేల్చి చెప్పారు. తమిళనాడు తరహాలో ఇక్కడ కూడా ఫీజు నియంత్రణ కోసం పర్మినెంట్ అథారిటీ ఉండాలని లేదంటే గుజరాత్?లో మాదిరిగా ప్రాథమిక విద్యకు 15 వేలు, ఉన్నత విద్యకు 25 వేలకు మించి ఫీజు ఉండొద్దనే రెండు అంశాల్ని ఆమె ప్రత్యామ్నాయంగా ప్రభుత్వానికి సూచించారు.

వేసవి కాలంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం: అంగన్వాడి టీచర్ జ్యోతి

- గట్టుమల్లలో ఇంటింటికీ అంగన్వాడి సేవలు

మన మహతి న్యూస్ లక్ష్మీదేవిపల్లి

లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల గ్రామపంచాయతీలో వేసవి కాలంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని అంగన్వాడి టీచర్ జ్యోతి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు వేసవి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో గంగమ్మ కాలనీలోని అంగన్వాడి సిబ్బంది చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు ఇంటి వద్దకే సేవలు అందించారు. ఈ సందర్భంగా టేక్ హోమ్ రేషన్‌గా గుడ్లు, పాలు, బాలామృతం తదితర పోషకాహార పదార్థాలను పంపిణీ చేశారు. అలాగే ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

లక్ష్మీదేవిపల్లిలో అంగన్వాడి పోషకాహార పంపిణీ చేసిన సర్పంచ్ తాటి అనిత

మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి వేసవి కాలంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ తాటి అనిత తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు వేసవి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో, లక్ష్మీదేవిపల్లి--2లో ఆమె ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు టేక్ హోమ్ రేషన్‌గా గుడ్లు, పాలు, బాలామృతం తదితర పోషకాహారాన్ని పంపిణీ చేశారు.అలాగే ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అంజమ్మ, ఏఎన్ఎం లక్ష్మి, స్వరూప, ఆశ వర్కర్ యశోదతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇటుక బట్టీలు తొలగించాలని నోటీసులు

మన మహతి. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ నుంచి కాట్రేవ్‌పల్లి, రుద్రసముద్రం, గోలపల్లి రోడ్డులో ఉన్న ఇటుక బట్టీ లను తొలగించాలని వాటి యజమానులకు మంగళవారం జీపీవో నర్సిములు నోటీసులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా బట్టీలు నిర్వహి స్తుండటంతో అందులో నుంచి బూడిద, మట్టి బాటసారుల కళ్లలో పడుతోందని గత ఏడాది రిలే నిరాహార దీక్షలు, రాస్తారోకోలు చేశారు. దీనికితోడు అధిక లోడ్తో వెళ్తుండ టంతో రోడ్డు దెబ్బతింటున్నట్లు చెప్పారు. దీనికితోడు బట్టీల సమీపంలో యంగ్ ఇండియా పాఠశాల నిర్మా ణం ప్రారంభం కానుంది. బట్టీలు తొలగించాలని గతంలో జిల్లా కలెక్టర్ ఆదే శాలు జారీ చేశారు. అప్పట్లో బట్టీల నిర్వాహకులు కొంత గడువు కోరగా ప్రస్తుతం గడువు ముగిసినా తొలగిం చడం లేదు. ఈ నేపథ్యంలో యజమానులకు నోటీసులు జారీ చేసి నట్లు జీపీవో నర్సిములు వెల్లడించారు.

రైతు సదస్సు సభ కు మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు రెండోవ డివిజన్ గుండ్ల సింగారం నుండి బయలుదేరిన కార్పొరేటర్ రవి నాయక్ మాజీ డైరెక్టర్ గానిపాక విజయ్ కుమార్ లావుడియా రాజు నాయక్.

హనుమకొండ జిల్లా మే 6 న్యూస్

కార్యక్రమంలో 2వ డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్ మరియు గ్రామ అధ్యక్షుడు జన్ను రాజు , యూత్ అధ్యక్షుడు గాదె శివ మాజీ ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ గణిపాక విజయ్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా రాజు నాయక్, కుమార్ సీనియర్ నాయకులు గాదె మొగిలి, సయ్యద్ ఖలీల్, మాదాసి కళ్యాణ్,జన్ను కృష్ణ, గాదె క్రాంతి , మోహన్ నాయక్ , అజ్మీర వెంకటేష్, బిక్షపతి, రమేష్,ఎండీ .ఖలీల్ ,భాస్కర్, రమేష్, బ్రహ్మచారి ,జానీ, రంజిత్, యూత్ నాయకులు ప్రశాంత్ సాయి, బిట్టు, సుమన్ , మహిళా నాయకు విజయ,రజియా పాల్గొన్నారు

ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలి

మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:

ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు విపరీతంగా పెరిగిన వంట గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు.సిపిఐ పాల్వంచ మండల,పట్టణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ వద్ద నుండి ప్రదర్శనగా అంబేద్కర్ సెంటర్ చేరుకొని ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్య మానవుడిపై ఆర్థిక భారం విపరీతంగా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా ఇంధన ధరలను నియంత్రించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని,దీని ప్రభావం నిత్యావసర వస్తువుల ధరలపై పడి పేద, మధ్యతరగతి ప్రజల బతుకు భారంగా మారుతోందని విమర్శించారు. గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలను వెంటనే తగ్గించకుంటే రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజాపంపిణీ వ్యవస్థను అటకెక్కించి పేదల నోటికాడ కూడును లాగేస్తున్నారని,వెంటనే పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను అయన డిమాండ్ చేశారు.ప్రజల ప్రాథమిక అవసరాలను హక్కుగా గుర్తించి నెరవేర్చాల్సింది పోయి,వాటిని వ్యాపార వస్తువులుగా మార్చడం సిగ్గుచేటన్నారు.వరి, మొక్కజొన్న పంటలు తక్షణమే ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు

చేయాలని సరిపడా బస్తాలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్,జిల్లా సమితి సభ్యులు,44డివి జన్ కార్పొరేటర్ వీసంశెట్టి విశ్వేశ్వరరావు,వీసంశెట్టి పద్మజ,అన్నారపు వెంకటేశ్వర్లు,నిమ్మల రాంబాబు,శనగారపు శ్రీనివాసరావు,మన్నెం వెంకన్న,జకరయ్య,గొర్ల నరేష్,పునుకుల సర్పంచ్ వజాజ కృష్ణవేణి నాగారం కాలనీ సర్పంచ్ తేజవత్ వినోద్,గౌతమి కృష్ణ, యాకయ్య,వేములపల్లి శ్రీనివాసరావు,కోటి తిరుపతయ్య, ప్రేమ,మేక రాంబాబు,గూగులోత్ రాములు,వాడే లక్ష్మి, పుష్ప,వజ్జా రాజేశ్వరి,వజ్జా లక్ష్మి,ఆదిలక్ష్మి,గడల తిరుపతమ్మ, కమటం ఈశ్వరమ్మ, సమ్మక్క,వెంకటమ్మ,అల్లి వెంకటేశ్వర్లు, వెంకన్న, సంజీవరావు,ఎస్కే కరీం,కోమటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ: జగన్నాధపురం రైతు వేదికలో రైతు సంక్షేమ సదస్సులో పాల్గొన్న కొత్వాలరైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తున్నదని పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు,డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్, మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రైతు వారోత్సవాలు నిర్వహిస్తున్నది.పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం రైతు వేదికలో పాల్వంచ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు సంక్షేమ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రైతులకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయన్నారు.రైతు రుణమాఫీ,ఎకరానికి రెండు దఫాలుగా 12 వేల రూపాయలు రైతు భరోసా,రైతు భీమా, రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర తోపాటు సన్న ధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్,రైతు వేదికలో

రైతులకు శాస్త్రవేత్తల ద్వారా పంటల మెళుకువలు శిక్షణ వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతున్నదన్నారు.రైతు సహకార వారోత్సవాలలో రైతులు పాల్గొని, సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకారాధికారి ఎ.శ్రీనివాసరావు,జిల్లా వ్యవసాయ శాఖాధికారి బాబూ రావు,హార్టికల్చర్ ఆఫీసర్ జె.కిషోర్,లేబర్ ఆఫీసర్ బీ.ఎన్. రాజు,డిసిసిబి మేనేజర్ ఎ.స్వప్న,యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజా ప్రసాద్,అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఏం.జయశ్రీ, మండల వ్యవసాయ శాఖాధికారి పి.శంభో శంకర్,సొసైటీ సీఈఓ జి.లక్ష్మి నారాయణ,సొసైటీ డైరెక్టర్లు జరబన సీతారాంబాబు,భూక్యా కిషన్,మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య,మాజీ ఎంపీటీసీ భూక్యా శంకర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న,కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు,చింతా నాగరాజు, రామయ్య,బి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

హేమాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభం

- ప్రతిష్టా ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి
- భక్తులతో కళకళలాడిన హేమాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి

మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మే 6

కీసర మండలం రాంపల్లిదాయర వెంకులోనిగుట్టలోని హేమాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. టీటీడీ వేద పండితుల బృందం వైఖానస ఆగమ శాస్త్రోక్తంగా నాలుగు రోజుల పాటు నిర్వహించే ప్రతిష్టా ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి దంపతులతో సంకల్పం చేయించి విశ్వక్సేనారాధనతో పుణ్యాహవచనం, అజస్ర దీపారాధన, ఆచార్య ఋత్విక్వరణ, మేదిని పూజ, మృత్సంగ్రహణం నిర్వహించి అంకురారోపణ చేశారు. అనంతరం వాస్తు పూజ, వాస్తు హోమం, వాస్తు శుద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.హేమాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల ప్రారంభ పూజల్లో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. వేద పండితు లు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికి శ్రీవారి ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి ఎంపీని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ కార్యాలయాలపై కలెక్టర్ మను చౌదరి ఆకస్మిక తనిఖీ

- రికార్డుల భద్రపరిచే విధానంపై అధికారులకు సూచనలు

మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 6

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని వివిధ శాఖల కార్యాలయాలను జిల్లా కలెక్టర్ మను చౌదరి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి కార్యాలయాల్లో నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పలు శాఖల రికార్డులను తనిఖీ చేసిన కలెక్టర్, వాటిని సక్రమంగా రికార్డు రూంలో భద్రపరచాలని అధికారులకు సూచించారు. కార్యాలయాల్లో పరిపాలనా పనితీరు మెరుగుపర్చాలని కూడా ఆదేశించారు.ఈ తనిఖీలో డీఆర్వో చంద్రావతి, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శామీర్పేట్‌లో ఘనంగా రైతు వారము కార్యక్రమం

- రైతు వారంలో నానో ఎరువులు, రుణాలపై చర్చ
- పంట రుణాలు, ఎఫ్‌పీఓలు, మార్కెటింగ్ అంశాలపై అవగాహన
- రైతులు సమూహాలుగా ఏర్పడి అవకాశాలు వినియోగించుకోవాలి

మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్పేట్ మే 4
తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ మరియు సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "రైతు వారము" కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం శామీర్పేట్ ఫార్మర్ సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీ (ఖీజూ)లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్పెషల్ కమిషనర్ ఫర్ కోఆపరేషన్ అండ్ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ పి.ఎస్. రాహుల్ రాజ్ ఐఏఎస్, జిల్లా సహకార అధికారి వి. నాగలింగచారి, సంఘం చైర్మన్ ఆర్. మధుకర్ రెడ్డి, కెనరా బ్యాంక్ లీడ్ బ్యాంక్ మేనేజర్ సి. శివకుమార్, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, సంఘ డైరెక్టర్లు, రైతు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వరి ధాన్యం సేకరణ, ఇన్‌పుట్లు మరియు నానో ఎరువులు, పంట రుణాలు, సహకార క్లబ్‌లు మరియు యువత భాగస్వామ్యం, ఎఫ్‌పీఓ సభ్యత్వ ప్రయోజనాలు, మార్కెటింగ్ మరియు డిజిటల్ పరివర్తన, రైతు–శాస్త్రవేత్తల పరస్పర చర్చ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పి.ఎస్. రాహుల్ రాజ్ మాట్లాడుతూ రైతులు ఒంటరిగా కాకుండా సమూహాలుగా, ఎఫ్‌పీఓలు ఏర్పాటు చేసుకుని బలోపేతం కావాలని సూచించారు. దీనివల్ల మార్కెటింగ్ అవకాశాలు, రుణ సదుపాయాలు మరియు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సులభంగా పొందవచ్చని తెలిపారు. రైతుల్లో చైతన్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

సోయిలేని టెలికాం సంస్థలు అవస్థలు పడుతున్నా ప్రజలు

- కెవి నరసింహ ఎం జె పి వి సి వ్యవస్థాపక అధ్యక్షులు

మన. మహతి న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.
గత కొన్ని నెలల నుండి ప్రజలకు తీవ్ర ఆటంకాలు కల్పిస్తున్న టెలికం సంస్థలు జియో ఎయిర్టెల్ వి ఐ బిఎస్ఎన్ఎల్ తదితర టెలికాం సంస్థల కాల్స్ ప్రజలు కాల్స్ మాట్లాడుతుండగానే సడన్గా కట్టవడం చాలా ఇబ్బందికరంగా గురి చేస్తున్నాయి అని కెవి నరసింహ అన్నరు నెలకు 349 రూపాయలు మూడు నెలలుకు గాను 999 తదితర ఆఫర్స్ వాడే కస్టమర్లు ఇంత పెద్ద మొత్తంలో రీఛార్జు చేసుకుంటున్న ఉపయోగం లేకుండా పోయింది చనిపోయిన విషయాలు పెళ్లి విషయాలు ఏమర్జెన్స్ విషయాలు లావాదేవీలా విషయాలు మాట్లాడుతున్నప్పుడు కస్టమర్లకు ఎలాంటి ఇంఫర్మేషన్ లేకుండా ఇద్దరు వ్యక్తులు మాట్లాడుతూన్నప్పుడు ఫోన్ కట్ చేస్తున్న తీరు బాగా లేదు అని అయన దుయ్యబాట్యారు ఆలా కట్టు కావడం వలన ఎదుటి వారు కావాలని కట్ చేశారు అని వారికి మనస్సులో అనుకుని బంధాలు విడిపోవడానికి టెలికామ్ సంస్థలు జియో ఎయిర్టెల్ విఐ బి ఎన్ ఎన్ ల్ కారణం అవుతున్నాయి అని తెలికామ్ చేస్తున్న తీరు వెంటనే మార్చుకునేలా ప్రజలకు సరైన కల్స్ నడిపే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని తెలంగాణ నాలుగున్నర కోట్ల భార త దేశం 140 కోట్ల ప్రజలతో పాటునరసింహ ం జె పి వి సి వ్యవస్థాపక అధ్యక్షులు కోరుతున్నారు

కెవి నరసింహ ఎం జె పి వి సి వ్యవస్థాపక అధ్యక్షులు 9393203075

జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కొల్లి ఫౌండేషన్ ఫౌండర్ కల్పనా చౌదరి.

- ఏజెన్సీ గ్రామాల పలు సమస్యలపై చర్చించిన కల్పనా చౌదరి



మన మహతి న్యూస్ పాల్వంచ
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వలస ఆదివాసి గ్రామాలైన మధ్యగుంపు నుండి కొత్తూరు వరకు ఉన్న 18 గ్రామాలు ఇప్పటికీ ప్రాథమిక సదుపాయాల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ గ్రామాల్లో గణనీయమైన జనాభా, ముఖ్యంగా చిన్నారులు నివసిస్తున్నప్పటికీ, విద్య, విద్యుత్, సురక్షిత తాగునీరు మరియు ఆరోగ్య సేవలు అందుబాటులో లేకపోవడం ఆందోళనకరంగా ఉంది. ఈ 18 గ్రామాల్లో 12 గ్రామాలకు ప్రాథమిక పాఠశాలలు లేవు. కేవలం రెండు గ్రామాల్లో మాత్రమే ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, మిగిలిన గ్రామాలు తాత్కాలికంగా ఎన్‌జీవోల సహాయంపై ఆధారపడుతున్నాయి. అదేవిధంగా, 13 గ్రామాలు ఇప్పటికీ విద్యుత్ సౌకర్యం లేకుండా చీకట్లోనే జీవనం సాగిస్తున్నాయి. కేవలం నాలుగు గ్రామాల్లో మాత్రమే పరిమితంగా విద్యుత్ లేదా సోలార్ సదుపాయం ఉంది. తాగునీటి సమస్య కూడా తీవ్రమైనదే. గంధ్రబండం వంటి గ్రామాలు ఇప్పటికీ వాగులపై ఆధారపడడం ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారింది. అదనంగా, 11 గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు లేకపోవడం వల్ల గర్భిణీ స్త్రీలు మరియు చిన్నారులు పోషకాహారం, ప్రాథమిక ఆరోగ్య సేవలకు దూరంగా ఉన్నారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత గ్రామాలకు తక్షణమే ప్రాథమిక సదుపాయాలు, పాఠశాలలు, విద్యుత్, సురక్షిత తాగునీరు మరియు అంగన్వాడీ కేంద్రాలు..ఏర్పాటు చేయాలని జిల్లా పరిపాలనను కోరడం జరిగింది. ఈ అంశాలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

16వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల జాతర..

- ఓకే రోజు 13 ఇండ్లకు వార్డు కౌన్సిలర్ భూమి పూజ..

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో 16వ వార్డు లో బుధవారం రోజు ఇందిరమ్మ ఇండ్ల జాతర సందడి నెలకొంది. బుధవారం ఒక్కరోజే ఏకంగా 13 ఇందిరమ్మ ఇండ్లకు స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ సలాం, వార్డ్ ఆఫీసర్ విష్ణు ముఖ్య నాయకులతో కలిసి భూమి పూజ చేసి.. ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అల్కూరి పావని మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో నియోజక వర్గానికి ఏకంగా 4వేల వరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, మక్తల్ పట్టణంలోని 16వ వార్డులో బుధవారం ఒక్కరోజే 13 ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఓక్క ఇంటికి ఉచితంగా ఐదు లక్షల రూపాయలను మంజూరు చేస్తుందని అన్నారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేసి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో రామ్ నారాయణ, మహమ్మద్ రంజాన్ ,ఆనంపల్లి రమేష్, వల్లంపల్లి ప్రవీణ్ కుమార్, దామరగిద్ద రాము, అమ్రేష్, కడే చూర్ రాజేష్, నీలి సంతోష్ కుమార్, ఇందిరమ్మ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్య వంట గ్యాస్ ధర పెంపు, వంట గ్యాస్ కొరతపై సిపిఐ తీవ్ర నిరసన

మన మహతి న్యూస్ ప్రతినిధి కేంద్ర ప్రభుత్వం వాణిజ్య వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ. 993 పెంచటం, వంట గ్యాస్ సిలిండర్ 25 రోజులకు ఒకటి సరఫరాపై సిపిఐ ఆధ్వర్యంలో వనపర్తి అంబేద్కర్ చౌక్ లో తీవ్ర నిరసన తెలిపారు. వాణిజ్య వంటగ్యాస్ సిలిండర్ను చౌరస్తాలో ఉంచి వాణిజ్య సిలిండర్ ధర తగ్గించాలని, వంటగ్యాస్ వారానికి ఒక సిలిండర్ ఇవ్వాలని, డీజిల్ పెట్రోల్ సరఫరా నిరంతరాయంగా కొనసాగించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సీనియర్ నేత మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ, వనపర్తి జిల్లా అధ్యక్షురాలు ఉపసర్పంచ్ కృష్ణవేణి, వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వినాదం తదితరులు మాట్లాడుతూ.. వాణిజ్య సిలిండర్ ధర అమాంతం 44% పెంచడం వల్ల హోటళ్లలో ఆహార పదార్థాలు తినుబండారాల ధరలు విపరీతంగా పెరిగాయి అన్నారు. సిలిండర్ ధర పెంపుతో గతంలో ఉన్న ధరల కంటే 50% హోటల్లో యజమానులు పెంచేశారన్నారు. ఇతర ప్రాంతాలకు ఆస్పత్రులకు వెళ్లేవారు అనివార్యమైతే హోటల్ కి వెళ్లి అంత ధర పెట్టి టీ టిఫిన్ భోజనం చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అంతేగాక వాణిజ్య సిలిండర్ ధర పెరగటంతో స్వచ్ఛంద సేవా సంస్థలు పేదలకు ఉచిత భోజనం పెట్టలేని పరిస్థితి ఉందన్నారు. హాస్టల్లో ఉండి చదువుకునే విద్యార్థుల మెస్ చార్జీలు పెంచారన్నారు. వెంటనే వాణిజ్య గ్యాస్ సిలిండ ధరను తగ్గించాలని డిమాండ్ చేశారు. గతంలో వంట గ్యాస్ సిలిండర్ ఎప్పుడు అవసరమైన బుక్ చేసుకునే పరిస్థితి ఉండేదని ఇప్పుడు 25 రోజులకు ఒకసారి బుక్ చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఆలోపు గ్యాస్ అయిపోతే కట్టెల పొయ్యి పై వండుకోవాల్సి వస్తుందన్నారు. పెట్రోల్ డీజిల్ సరఫరా లో కేంద్రం వైఫల్యం చెందిందన్నారు. గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను పెంచమని హామీ ఇచ్చి నరేంద్ర మోడీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. త్వరలో పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతాయని వినవస్తోందని ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేష్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఉపసర్పంచ్ కృష్ణవేణి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వినాదం, సిపిఐ వనపర్తి పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, డిహెచ్పిఎస్ సహాయ కార్యదర్శి శేఖర్, సిపిఐ మాజీ పట్టణ కార్యదర్శి ఎర్రకురుమయ్య, నాయకులు రమణ వంశీ రాంబాబు సురేష్ జ్యోతిసుప్రియ బాలిమియా గాయత్రి విజయ్ సామి పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని..

మన మహతి.న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డులో అంగన్వాడీ కేంద్రంను స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారం సరిగా అందుతుందా లేదా అని ఆరా తీశారు. దీంతోపాటు చిన్నారుల ఎదుగుదల సరిగా ఉందా లేదా, వయసుకు తగిన బరువు ఉన్నారా లేదా అని పరిశీలించారు. అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీల జీతాల పెంచామని, అతి త్వరలో అంగన్వాడీలలో చిన్నారులకు ప్రీ ప్రైమరీ ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు వివరించారు. మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో నియోజవర్గంలోని అన్ని అంగన్వాడీలకు సొంత భవనాలు అందించి, అతి త్వరలో వాటికి మహర్దశ తీసుకొస్తున్నామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న 16వ వార్డు నాయకులు మహమ్మద్ రంజాన్ రాజా, అన్నంపల్లి రమేష్, వల్లంపల్లి ప్రవీణ్ కుమార్, అమ్రేష్, కడేచూర్ రాజేష్, దామరగిద్ద రాము, నీలి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

నిష్పాక్షిక సేవలకు గుర్తింపుగా ఈఈ మధుకర్‌కు ఘన సన్మానం

యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి మరియు
సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న... ఈఈ మధుకర్

మన మహతి న్యూస్ భద్రాచలం
తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఉమ్మడి జిల్లా ఉద్యోగుల ఆధ్వర్యంలో గిరిజన శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్‌కు ఘన సన్మానం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు మరియు ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ఐఎఎస్ ఆదేశాలను కట్టుదిట్టంగా పాటిస్తూ, గత ఆరు నెలలుగా పలు అభివృద్ధి పనులను పురోగతిలోకి తీసుకువచ్చి, యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నందుకు ఆయనను సన్మానించారు. ప్రతిరోజూ టూర్ ప్రోగ్రామ్ నిర్వహిస్తూ, అభివృద్ధి పనుల పురోగతికి సంబంధించిన ఫోటోలు రాష్ట్ర స్థాయి ఉద్యోగ సంఘాల గ్రూపుల్లో పంచుతూ, ఇతర ఉద్యోగులకు ప్రేరణగా నిలుస్తున్నారు. బాధ్యతాయుతంగా, నిష్పాక్షికంగా పనిచేస్తూ సహచరుల మనస్సులో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య, అలాగే వివిధ శాఖలకు చెందిన పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ మాట్లాడుతూ.. విధుల పట్ల అంకితభావం, క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన విధానాలను స్వీకరించి, సేవా దృక్పథంతో ప్రభుత్వ సేవలు అందించాలని సూచించారు. అలాగే ప్రజల మనసు గెలుచుకోవడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని శాఖలకు మంచి పేరు తీసుకురావాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ కార్యాలయంలో ఏసీ ఛాంబర్ ప్రారంభించిన ఈ ఈ మధుకర్

మన మహతి న్యూస్ భద్రాచలం మే 6 గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏసీ ఛాంబర్‌ను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఘనంగా ప్రారంభించారు. కార్యాలయ సిబ్బంది సౌకర్యార్థం, మెరుగైన పని వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఛాంబర్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాట్లాడుతూ, ఉద్యోగులు సౌకర్యవంతమైన వాతావరణంలో పనిచేస్తే పనితీరు మరింత మెరుగవుతుందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శాఖ సిబ్బంది, అధికారులు పాల్గొని, ఈ నూతన ఏర్పాటుకు ఆనందం వ్యక్తం చేశారు.

బిఆర్ఎస్ కార్యకర్త కు చెందిన ఇందిరమ్మ గృహ ప్రవేశం లో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి.

సంగారెడ్డి, మే 06,మన మహతి న్యూస్ : అనంతరం బేగంపేట గ్రామం లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహ ప్రవేశం లో నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ కి చెందిన గ్రామ కార్యకర్త ఎల్లా గౌడ్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా గృహం నిర్మాణం పూర్తయింది. ఎల్లా గౌడ్ ఇంటి గృహ ప్రవేశానికి నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవడం విశేషం. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తన మన అనే బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా ఎలాంటి వివక్ష లేకుండా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు చిదృప్ప రఘు గౌడ్, మహేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో ఫోమ్ వాష్ సర్వీస్ సెంటర్ ప్రారంభం.

సంగారెడ్డి, మే 06,మన మహతి న్యూస్ :
సంగారెడ్డి బైపాస్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫోమ్ వాష్ సర్వీస్ సెంటర్‌ను టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి ఆధునిక సేవా కేంద్రాలు పట్టణ అభివృద్ధికి తోడ్పడటంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ వెంకట్ రాజు, కౌన్సిలర్ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు అన్నా క్యాంటీన్ కు ఒక రోజు ఉచిత భోజనానికి స్పాన్సర్ చేసిన తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కుమార్ వారి కుటుంబ సభ్యులు

మన మహతి ప్రతినిధిభ్రమరాంబ తిరువూరు న్యూస్,మే.7

తిరువూరులోని అన్న క్యాంటీన్ లో ఒకరోజు ఉచిత భోజనానికి స్పాన్సర్ చేసిన తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.కుమార్ వారి కుటుంబ సభ్యులు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.కుమార్ మాతృమూర్తి ఏ.లక్ష్మమ్మ జ్ఞాపకార్థం సందర్భంగా ఈరోజు తిరువూరులో ఉన్న అన్నా క్యాంటీన్ లో నిరుపేదలకు ఉచితంగా భోజనాన్ని అందించనున్నట్లు తెలిపిన తిరుగు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.కుమార్ ఈ సందర్భంగా. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారు ఎవరు ఆకలితో ఉండకూడదని 5.రూపాయలకే నిరుపేదల కడుపు నింపటానికి ఎంతో విజన్ తో అన్నా క్యాంటీన్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపిన రెవెన్యూ డివిజనల్ అధికారిఇంట్లో ఏదైనా శుభకార్యాలు ఉంటే అన్నా క్యాంటీన్ లకు కుటుంబ సభ్యులు ఉచిత భోజనానికి స్పాన్సర్ చేయాలని ప్రజలను కోరిన రెవెన్యూ డివిజనల్ అధికారి ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.కుమార్ ను అభినందించిన రాష్ట్ర ప్రభుత్వం

ముఖ్యమంత్రి పర్యటన పై సభా ప్రాంగణములో - భద్రత ఏర్పాట్లు పరిశీలన పై - సమగ్ర సన్నాహక సమావేశంలోశాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు!

మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఏ. కొండూరు న్యూస్ మే.7

ఏ.కొండూరు మండలం, మాధవరం గ్రామంలో ఈ నెల 9.వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో.మాధవరం గ్రామంలో సమగ్ర సన్నాహక సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశా ఐఏఎస్,జాయింట్ కలెక్టర్ ఇలక్కియ బుధవారం అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి,విభాగాల వారీగా బాధ్యతలను కేటాయిస్తూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు మరియు రాష్ట్ర సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.సమావేశం లో జరిగిన ముఖ్య అంశాలు కార్యక్రమ భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జెడ్ ప్లస్ స్థాయి బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.హెలిప్యాడ్,సభా ప్రాంగణం, రహదారులు,పార్కింగ్ ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు.సభా ప్రాంగణంలో వీఐపీ,ప్రజల కూర్చునే ఏర్పాట్లు,పార్కింగ్ సదుపాయాలు,

ప్రోటోకాల్ ప్రకారం నిర్వహణ చేపట్టాలని తెలిపారు. తాగునీరు,మొబైల్ టాయిలెట్లు,శుభ్రత,అలంకరణ పనులను పంచాయతీరాజ్,మున్సిపల్ శాఖలకు అప్పగించారు.ఆరోగ్య శాఖ ద్వారా మెడికల్ క్యాంపులు,అంబులెన్స్ సేవలు, అత్యవసర వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.సమాచారం ఉ ప్రజాసంబంధాల శాఖకు మీడియా గ్యాలరీ,ప్రసార ఏర్పాట్ల బాధ్యతలు అప్పగించారు.విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని మరియు అగ్నిమాపక శాఖ అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని సూచించారు.బిఆహార భద్రత అధికారులు ఆహార నాణ్యతను పర్యవేక్షించాలని ఆదేశించారు.సమావేశం అనంతరం శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు సభా స్థలంలో జరుగుతున్న ఏర్పాట్లను మరియు హెలికాప్టర్ (హెలిప్యాడ్) దిగే ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ లక్ష్మీశా మరియు ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్వరరావు తో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీరాజ్,పోలీస్ తదితర శాఖల అధికారులు మరియు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు సన్నాహాలు వేగవంతం - దక్షిణ మధ్య రైల్వే లో విశాఖ జోన్ కేంద్రం ప్రకటించడం చంద్రబాబు నాయుడు కృషి ఫలితమే

- కేంద్ర మంత్రులకు,ముఖ్యమంత్రికి ఉప,ముఖ్యమంత్రి కి
- ధన్యవాదాలు తెలిపిన!
- శాసనసభ్యులు కూలికపూడి శ్రీనివాసరావు!

డెమోక్రసీ ప్రతినిధి:మెహర్ బాబా తిరువూరు న్యూస్.మే.7

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాక కోసం తిరువూరు నియోజకవర్గ ప్రజలు దాదాపు 28.నెలలుగా ఎదురుచూస్తున్నారని శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 9.వ తేదీన ముఖ్యమంత్రివర్యులు ఏ.కొండూరు మండలం వెస్ట్ మాధవరం గ్రామానికి వచ్చి రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు సభా స్థలం మరియు ప్రాంగణాన్ని పరిశీలిస్తున్నారని శాసనసభ్యులు వారు తెలిపారు.బుధవారం తిరువూరులోని శాసనసభ్యులు వారి క్యాంప్ కార్యాలయంలో జనసేన.బీజేపీ కూటమి నాయకులతో కలిసి నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన సభకు సన్నాహాలు వేగవంతముగా జరుగుతున్నాయని మెట్ట గిరిజన ప్రభావిత ప్రాంతమైన ఏ.కొండూరు మండలాన్ని నూతన రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏ ముఖ్యమంత్రి కూడా సందర్శించలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాధవరం గ్రామానికి రావడం నియోజకవర్గ ప్రజలతో పాటు గిరిజనుల్లో ఆనందాన్ని కలిగించిందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, రహదారుల నిర్మాణం,రైతు సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలు చేస్తున్నామని శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో రైతు పాస్ పుస్తకాలపై రాష్ట్ర రాజముద్రకు బదులుగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఫోటో ముద్రించారని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాష్ట్ర రాజముద్రతో రైతులందరికీ పాస్ పుస్తకాలు అందజేస్తోందని శాసనసభ్యులు వివరించారు.
ఏ.కొండూరు మండలం కిడ్నీ సమస్యలకు ప్రభావిత ప్రాంతమని గుర్తుచేసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు కూటమి ప్రభుత్వం 2014--19 కాలంలోనే జలజీవన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించిందన్నారు. అనంతరం వచ్చిన ప్రభుత్వం ఆ ప్రాజెక్టును పట్టించుకోలేదని ఆరోపించారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.49,కోట్లతో జలజీవన్ పనులను వేగవంతం చేసి,ఇంటింటికీ పైపుల ద్వారా శుద్ధమైన కృష్ణా జలాలను తాగునీరుగా అందించుటకు పనులు పూర్తి అవడం జరిగిందని శాసనసభ్యులు తెలిపారు.అదేవిధంగా

మరిన్ని గ్రామాలకు కృష్ణా జలాలు అందేలా కొత్త ప్రాజెక్టులను రూపకల్పన చేస్తున్నామని శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. పేద,బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని శాసనసభ్యులు వారు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని తిరువూరు నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.దక్షిణ మధ్య రైల్వేలో విశాఖ జోన్ కేంద్రం ప్రకటించడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి ఫలితమని శాసనసభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో నాలుగు మండలాల టీడీపీ,జనసేన,బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యువత,మహిళలు మరియు పాల్గొన్నారు.

సంగారెడ్డి, కంది మండలాల్లో పర్యటించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.

- సంగారెడ్డి మండలం లో కుల్పగూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభం, కంది మండలం బేగం పేట గ్రామం లో బిఆర్ఎస్ కార్యకర్త

సంగారెడ్డి, మే 06,మన మహతి న్యూస్ :
సంగారెడ్డి, కంది మండలాల్లో బుధవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పర్యటించారు. సంగారెడ్డి మండలం కుల్పగూరు గ్రామంలో పిఏసీఎస్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రైవేటు మిల్లర్ల వద్ద వడ్లు అమ్మ కూడదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం అమ్మాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ లక్ష్మా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చిద్రుప్ప రఘు, బలరాం, బుచ్చిరాం లు, ఖలీల్ పాల్గొన్నారు

నిజామాబాద్ జిల్లాలో నెమ్మదిగా సాగుతున్న ధాన్యం కొనుగోళ్లు – వర్షాలతో వడ్లు కాపాడుకునేందుకు రైతుల అవస్థలు

నిజామాబాద్ జిల్లా: నిజామాబాద్ జిల్లాలో వరి రైతులకు కష్టాలు కొనసాగుతున్నాయి. ఎన్నడూ లేని విధంగా ధాన్యం కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. లారీల కొరత తీవ్రంగా వేధిస్తోంది. మిల్లులకు తరలించాల్సిన బస్తాలు కేంద్రాల్లోనే పేరుకుపోతున్నాయి. కొనసాగుతున్న రైతుల కష్టాలు : ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ మందకొడిగా సాగుతోంది. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అకాల వర్షాల భయంతో పగలు, రాత్రి ధాన్యాన్ని కాపాడుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చి నెలరోజులు గడుస్తున్నా సగం కూడా కొనుగోలు చేయని దుస్థితి నెలకొంది. జాప్యం వల్ల వడ్లు బాగా ఎండి బరువులో తేడాలొస్తున్నాయని రైతులు

ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత : ఐకేపీ కేంద్రాల్లో లారీల కొరత తీవ్రంగా వేధిస్తోంది. రోజుకు ఒక్కటైండు లారీలు మాత్రమే లోడింగ్ చేసి మిల్లులకు తరలిస్తున్నారు. తూకాలు వేసిన బస్తాలు కేంద్రాల్లోనే పేరుకుపోతున్నాయి. ధాన్యం సేకరణలో సమస్యలు పరిష్కరించాలని కర్షకులు రోడ్డెక్కుతున్నా ఫలితం లేకుండాపోతో ంది. హమాలీలు, లారీలు కొరత ఉందని అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపి స్తున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రి యను వేగవంతం చేయాలని కర్షకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. "ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ నెమ్మదిగా సాగు తోంది. ఒక వేళ కాంటాలు అయినా లారీలు మాత్రం రావట్లేదు. కొనుగోలు కేంద్రాల్లో ఎక్కువ రోజులు ధాన్యం ఉండటం వల్ల సుమారు కిలో నుంచి రెండు కిలోల వరకు బరువు తగ్గిపోతోంది. దీనివల్ల తీవ్రంగా నష్టపోతున్నాం. ప్రభుత్వం స్పందించి ధాన్యం సేకరణలో వేగం పెంచాలని కోరుతు న్నాం. రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అధికారులకు పలుమార్లు మా సమస్యలు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోతోంది. వీలైనంత వేగంగా ధాన్యం తూకం వేసి మమ్మల్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. – రైతులుప్రభుత్వం ఆదుకోవాలి : కాంటాలు పెట్టిన కూడా బస్తాలు వారం, పది రోజులు ఆగిపోయి, ఎండలకు తరుగొస్తున్నాయి రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం ఎండిపోయి, బరువు తగ్గిపోతున్నాయన్నారు. రైస్?మిల్లర్?లు తరుగొస్తున్నాయని ధాన్యం బస్తాలను దింపుకోవట్లేదని బాధపడుతున్నారు. అందరు కలిసి రైతులను నష్టపెడుతున్నారని వాపోయారు. అకాల వర్షాలు, లారీల కొరత ఎక్కువైందని ఆవేదన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఏమి చేయాలో తెలియడం లేదని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు ప్రార్థిస్తున్నారు.

భద్రతా సలహాదారుగా మాజీ డీజీపీ నియామకం చెల్లదంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు



హైదరాబాద్, మే 06: తెలంగాణ రాష్ట్ర భద్రతా సలహాదారుగా మాజీ డీజీపీ బి. శివధర్ రెడ్డి నియామకం చెల్లదంటూ హైకోర్టులో టి. ధన్‌పాల్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఆయన నియామకంపై ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 559పై స్టే విధించాలని హైకోర్టుకు ఆయన విజ్ఞప్తి చేశారు. తాత్కాలిక డీజీపీ నియామకంపై గతంలో దాఖలు చేసిన పిటిషన్‌కు అనుబంధంగా కొత్త అప్లికేషన్‌ను పిటిషనర్ కోర్టులో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా డీజీపీ నియామకం జరిగిందని తన పిటిషన్‌లో ధన్‌పాల్ రావు స్పష్టం చేశారు. యూపీఎస్సీ నుంచి అర్హుల జాబితా తీసుకోలేదని పిటిషన్‌లో ఆయన ఆరోపించారు. ఆ పిటిషన్ పెండింగ్‌లో ఉండగానే.. డీజీపీగా నియామకం జరిగిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. చీఫ్ సెక్రటరీ ర్యాంకులో ఆయనను నియమించడంపై పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు.

నల్లాలకు అక్రమంగా మోటార్లు బిగిస్తే కఠిన చర్యలు

హైదరాబాద్, మే 6 : భాగ్యనగరంలో నీటి సరఫరా వ్యవస్థను దెబ్బతీసే అక్రమ మోటార్లపై జలమండలి విజిలెన్స్ విభాగం కఠిన చర్యలు చేపట్టింది. కూకట్‌పల్లి జోన్ పరిధిలోని పలు కాలనీల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన అధికారులు అక్రమంగా నల్లాలకు మోటార్లు బిగించిన వారిపై చర్యలు తీసుకున్నారు. ఈ దాడుల్లో మొత్తం 18 మోటార్లను సీజ్ చేశారు. కూకట్‌పల్లి జోన్‌లో స్పెషల్ డ్రైవ్..జలమండలి విజిలెన్స్ అధికారులు ఈరోజు (బుధవారం) కూకట్‌పల్లి జోన్ పరిధిలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. బాలాజీ నగర్ వార్డు, ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-1 ప్రాంతాల్లో అక్రమ నీటి వినియోగంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అధికారుల పరిశీలనలో భాగంగా పైపులైన్‌లకు నేరుగా మోటార్లు బిగించి నీటిని అక్రమంగా వాడుకున్నట్లు అధికారులు గుర్తించారు. క్రిమినల్ కేసు నమోదు చేస్తాం..ఇలా

నిబంధనలు ఉల్లంఘించిన ఇళ్ల వద్ద నుంచి మొత్తం 18 అక్రమ మోటార్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత వ్యక్తులకు హెచ్చరికలు జారీ చేశారు. రెండోసారి పట్టుబడితే రూ.5,000 జరిమానా విధిస్తామని, అవసరమైతే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. నీటి సరఫరా వ్యవస్థను దుర్వినియోగం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రేషన్ లబ్ధిదారులకు శుభవార్త.. సన్న బియ్యంతో అవి కూడా పంపిణీ, భట్టి విక్రమార్క కీలక ఆదేశం

హైదరాబాద్: తెలంగాణలోని రేషన్ లబ్ధిదారులకు శుభవార్త. రాష్ట్రంలోని ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం రేషన్ కార్డులోని ప్రతి సభ్యు డికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుండగా.. తాజాగా ప్రజల ఆరోగ్యానికి మేలు చేసే చిరుధాన్యాలను పంపిణీ చేయాలని డిసైడ్ అయ్యారు. ముఖ్యంగా జొన్నలను కూడా రేషన్ కార్డుదారులకు అందజేయాలని నిర్ణయించింది. పౌష్టికాహార లోపాన్ని నివారించి, పేదలకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. మంగళవారం జరిగిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మార్క్‌ఫెడ్ ద్వారా సేకరించిన జొన్నలు,

మొక్కజొన్నలను మార్కెట్ వేలంలో కాకుండా నేరుగా పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. దీనివల్ల మధ్య వర్తుల ప్రమేయం ఉండదని ప్రభుత్వం సేకరి ంచిన పంట నేరుగా సామాన్యుడి చెంతకు చేరు తుందని అన్నారు. వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ గురుకులాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు వడ్డి స్తున్న చేర్చాలని నిర్ణ యించారు. అన్నపూర్ణగా పేరుగాంచిన రాష్ట్ర ంలో ఏ విద్యార్థి కూడా పోషకాహార లోపంతో బాధపడకూడదని భట్టి నూచించారు. మరోవైపు, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం మార్కెట్‌లో జొన్నలు, మొక్కజొన్నల ధరలు మద్దతు ధర కంటే తక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వమే రంగంలోకి దిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం అందకపోయినా రాష్ట్ర సొంత నిధులతోనే యాసంగి పంటను సేకరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 278 కొనుగోలు కేంద్రాల ద్వారా మొక్కజొన్న సేకరణ కొనసాగుతుండగా.. ఇప్పుడు జొన్నలను కూడా అదే రీతిలో సేకరించనున్నారు. యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.68 లక్షల ఎకరాల్లో జొన్నలు సాగవగా.. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ఆ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి పీడీఎస్ ద్వారా పంపిణీ చేయనుంది. ఈ విధానం వల్ల అటు రైతులకు ఆర్థిక భద్రత, ఇటు ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది. త్వరలోనే పంపిణీకి సంబంధించిన విధివిధానాలు ఖరారు చేసి, అమల్లోకి తీసుకురానున్నారు.

తమిళనాడులో విజయ్ గెలవటం దిగ్భ్రాంతికరం

హైదరాబాద్: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అద్భుత విజయం సాధించింది. దశాబ్దాలుగా రాష్ట్ర రాజకీయాలను శాసిస్తున్న ద్రవిడ దిగ్గజాలైన డీఎంకే, అన్నాడీఎంకేలను కాదని.. పార్టీ పెట్టిన కేవలం రెండేళ్లలోనే విజయ్ పార్టీ 108 స్థానాలు గెలుచుకుంది. విజయ్ తన సినీ గ్లామర్‌ను కేవలం ఆకర్షణగా మాత్రమే కాకుండా.. క్షేత్రస్థాయిలో పక్కా ప్రణాళికతో ఓట్లుగా మలుచుకోవడంలో విజయవంతమ య్యారు. రేపో మాపో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు రెడీ అయ్యాడు. ఈ క్రమంలో విజయ్ విజయంపై లోక్‌సత్తా పార్టీ అధినేత జయ ప్రకాశ్ నారాయణ కీలక కామెంట్స్ చేశారు. విజయ్ గెలుపు ఎవరూ ఊహించనిదని అన్నారు. స్టాలిన్ మంచి పాలన అందించినా.. తమిళ ఓటర్లు విజయ్ టీవీకే వైపు మళ్లారని అన్నారు. ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ మేరకు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.' నిజాయితీగా చెప్పాలంటే ఇవి ఎవరూ ఊహిం చని ఫలితాలు. కమల్, రజినీ వంటి చాలా మంది సినిమా యాక్టర్లకు

దక్కని అవకాశం విజయ్‌కు దక్కింది. తెలంగాణలో హైదరాబాద్ మాత్రమే అభివృద్ధి చెందింది.. కానీ తమిళనాడు అలా కాదు. అక్కడ 50 శాతం పట్టణీకరణ ఉంది. ఉన్నంతంలో మంచి పరిపాలన అందిస్తున్న రాష్ట్రంగా తమిళనాడుకు పేరుంది. ప్రస్తుత రాజకీయాలు మారిపోయాం ఖ.. ప్రజలు ప్రత్యామ్నాయం కోసం చూస్తు న్నారు. ఇప్పుడున్న కాలం పిల్లలు ముఖ్యంగా జన్‌జీలు అద్భుతాలు ఆశిస్తున్నారు. ఒకే ఒక్కడు సినిమాలో అర్జున్ ఒక్కరోజు సీఎం మాదిరిగా.. క్షణాల్లో అద్భుతాలు జరగాలని ప్రస్తుత జన్‌జీ యువత కోరుకుంటోంది. కానీ ఇది చాలా ప్రమాదకరం. ఎదైనా అభివృద్ధి జరగాలంటే కొంత కాలం పడుతుంది. అనుకున్నంతలోనే అన్నీ అయిపోవు. నేపాల్ జన్‌జీ ఉద్యమం ఆ తర్వాత 35 ఏళ్ల కుర్రాడు ప్రధాని అయిన ఫలితాలు తమిళనాడులో చూశాం. మార్పు రావాలని కోరుకోవటంలో తప్పు లేదు. కానీ క్షణాల్లోనే అన్నీ మారిపోవాలని కోరుకోవటం ప్రమాదకరం. అందుకే ప్రధాన రాజకీయ పార్టీలు విమర్శనమంగా ఆలోచించాలి. లేదంటే దేశం ప్రమాదంలో పడుతుంది. స్టాలిన్ ఓడిపోతాడని ఎవరూ ఊహించి ఉండరు. విజయ్ గెలుస్తాడని కూడా ఎవరూ అనుకొని – తెలియకుండా సైలెంట్‌గా విజయ్ వైపు మళ్లారు. కుట్రలు, వ్యూహాల కారణంగానే మంచి పాలన అందిస్తున్న స్టాలిన్ ఓడిపోయి ఉంటాడు. ప్రజల నిర్ణయానికి మనం భాష్యం చెప్పలేం. అనుహ్యంగా తమిళనాడులో ఏఐడీఎంకే, డీఎంకే పార్టీలను పక్కన పెట్టి ఒక కొత్త మట్నహం.. తన నటనతో జనాలను మెప్పించిన మట్నహం.. పెద్దగా సిద్ధంత ప్రతిపాదిక ఏం లేకుండా.. నెగ్గటం అనేది నిజంగా దిగ్భ్రాంతికరం.' అని జయ ప్రకాశ్ నారాయణ వ్యాఖ్యనించారు.

బీఎస్సీ నర్సింగ్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం! - విద్యార్థిని సోదరుడు ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి

వరంగల్: వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కళాశాల ఆవరణలోని బీఎస్సీ నర్సింగ్ కాలేజీలో ఇటీవల జరిగిన ర్యాగింగ్ సంబంధిత ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత శుక్రవారం సమీపంలో బీఎస్సీ నర్సింగ్ ఫైనల్ ఇయర్ బీఎస్సీ ఫైనల్ ఇయర్ ఫస్ట్ సెకండ్ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థినుల మధ్య విద్యార్థినుల మధ్య వాగ్వాదం జరిగింది. జూనియర్‌వి మమ్మల్నే డబ్బులు అడుగుతావా : ఎంజీఎం ఆసుపత్రికి బస్సు డీజిల్ ఖర్చులు వసూలు చేయాలని జూనియర్ విద్యార్థిని సీనియర్లను ఫోన్ ద్వారా అడిగినందుకు సీనియర్లు ఆమెతో దురుసుగా మాట్లాడారు. ఫోన్‌ను లాక్కున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. జూనియర్‌వి మమ్మల్నే డబ్బులు అడుగుతావా, హాస్టల్లో ఫోన్ ఎలా వాడుతున్నావంటూ మాటల పోరు మొదలుపెట్టారు. అలా బాధితురాలి ఫోన్‌ను సీనియర్లు లాక్కున్నారు. దీంతో ఈ విషయం వివాదాస్పదమైంది. బాధితురాలి సోదరుడి ఫిర్యాదు : సీనియర్లు, జూనియర్ల మధ్య జరిగిన గొడవ ఫస్ట్ సెమిస్టర్ విద్యార్థిని సోదరుడికి తెలిసింది. దీంతో తన సోదరికి ఏమైన జరుగుతుందేమోనన్న భయంతో బాధిత విద్యార్థిని సోదరుడు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు ముందే కళాశాల ప్రిన్సిపల్ సునీత ఇరు వర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి సమస్యను పరిష్కరించారు. కాలేజీ ప్రిన్సిపల్ సునీత ఇరు పక్షాలను పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చి సమస్యను పరిష్కరించారు. డే స్కాలర్లు హాస్టల్‌లోకి వెళ్లవద్దని ఆదేశాలు జారీ చేశారు. వరంగల్ కలెక్టర్ డా. సత్యశారద కూడా ఈ విషయంపై ప్రిన్సిపల్‌తో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

మెట్రో ఫేజ్-2కు సత్వరమే అనుమతులివ్వండి - కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం లేఖ

హైదరాబాద్ : మెట్రోరైలు రెండో దశకు సంబంధించిన పను లను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. హైదరాబాద్ మెట్రో మొదటి దశ ప్రాజెక్టులో వంద శాతం షేర్ల కొనుగోలు చేసి ప్రాజెక్టును గత నెల 30న ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు కేంద్ర, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శికి రాసిన లేఖలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అభ్యంతరాలు తొలిగిపోయాయి : రాష్ట్ర ప్రభుత్వం మెట్రోను స్వాధీనం చేసుకోవడంతో కేంద్రం లేవనెత్తిన అభ్యంతరాలు తొలగిపోయాయని, ఇప్పటికైనా మెట్రో రెండోదశ ఎ,బిలో ఏడు మార్గాల సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్)లను ఆమోదించాలని ఆ లేఖలో కోరారు. ఈ విషయాలపై మాట్లాడానికి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ ఖట్టర్‌ను బుధవారం ఉదయం 10 గంటలకు కలవాడానికి సీఎం రేవంత్?రెడ్డి శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి దిల్లీకి వెళ్లనున్నారు. మెట్రో మొదటి దశను స్వాధీనం గురించి వివరించి, రెండోదశను తొందరగా ఆమోదించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున వినతిపత్రాన్ని ఆయన అందజేయనున్నారు. ఈ నెల 10న ప్రధాని మంత్రి నరేంద్ర మోది హైదరాబాద్?కు రానున్నారు. మోదీ ఈ పర్యటలోనూ మెట్రో రెండోదశ, రాష్ట్రానికి రావాల్సిన ఇతర విషయాలపై కూడా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధానితో చర్చించనున్నారు. ఎల్?అండ్?టీతో కచ్చితమైన ఒప్పందం : మెట్రోకు సంబంధించిన రెండోదశ ప్రతిపాదనలు, డీపీఆర్?లను 2024 నవంబర్?లో రాష్ట్రం కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. అయితే మెట్రో రెండోదశ పనులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం ఉంది. మొదటి దశ ప్రాజెక్టును ప్రైవేటు కంపెనీ నిర్వహిస్తుంది. కేంద్ర మాత్రం మెట్రో రెండో దశ పూర్తిగా నిర్మించాలని భావిస్తుంది. అందుకని ఎల్?అండ్?టీతో కచ్చితమైన ఒప్పందం చేసుకోవాలని చెప్పింది. ప్రస్తుతం ఎల్?అండ్?టీ నుంచి మెట్రో అధికారాలు ప్రభుత్వం చేతికి రావడంతో కేంద్ర ప్రభుత్వం అభ్యంతరాలన్నీ తొలిగిపోయాయి. దీంతో మెట్రో మొదటి దశ, రెండో దశ ప్రభుత్వం యాజమాన్యంలో ఉండనున్నాయి. ఈ ప్రాజెక్టు నిర్మించడానికి అవసరమయ్యే రుణాలను ఇవ్వడానికి ఏడీబీ, జైకా వంటి అంతర్జాతీయ కంపెనీలు అంగీకరించినందుకు కేంద్ర అనుమతులు కీలకంగా మారాయి.

కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై సమగ్రంగా పూర్తి వివరాలు సమర్పించండి

హైదరాబాద్ : అక్కడో పని ఇక్కడో పని చేపట్టడం కాకుండా కాళేశ్వరం ప్రాజెక్టులో చేపట్టిన అన్ని ప్యాకేజీల వివరాలను సమగ్రంగా తయారు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు టీఎంసీ పనులతో సహా అన్నిం టిలోనూ భూసేకరణ, జరిగిన పని, చేయాల్సిన పని ఇలా అన్ని వివరాలు ఉండాలని సూచిం చారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ నుంచి ఉమ్మడి నిజామాబాద్‌కు నీటిని మళ్లించే 21, 22 ప్యాకేజీల పనుల గురించి ఇటీవల సీఎం సమీక్షించారు. మాసాని, మంచిప్ప చెరువుల సామర్థ్యం పెంచడానికి గతంలో ఇచ్చిన ఉత్తర్వులు, మళ్లీ రద్దు చేయడం, కొత్తగా ఐదు టీఎంసీలతో చెరువుల కెపాసిటీని పెంచి నీటిని సప్లై చేయడం తదితర ప్రతిపాదనలపై సమీక్షలో చర్చకు వచ్చాయి. 0.2 టీఎంసీ సామర్థ్యం గల చెరువు నుంచి ఐదు టీఎంసీల నీటిని ఎలా ఇవ్వగలరని, పనులు చేపట్టడం, తర్వాత సమస్యలు రావడం కాకుండా అన్ని అంశాలను సమగ్రంగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మల్లన్నసాగర్ వరకు చేపట్టిన అదనపు టీఎంసీ పనులు కూడా ఆగిపోయాయి. ఎల్లంపల్లి నుంచి మల్లన్నసాగర్‌కు అదనపు టీఎంసీ : ఈ పనులు పూర్తయితే గానీ మల్లన్నసాగర్ నుంచి లక్ష్యం మేరకు నీటిని ఇవ్వడం ఏ మాత్రం వీలుకాదు. మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్ తాగునీటికి, మూసీ

పునరుజ్జీవనానికి 20 టీఎంసీల వినియోగంతో పనులను చేపట్టారు. ఈ పనులు ప్రారంభమై వేగంగా జరుగుతున్నాయి. రెండేళ్లలో వీటిని పూర్తి చేయాలని సర్కారు లక్ష్యంగా పెట్టుకొంది. ఈ నీటి మళ్లింపు పథకం పూర్తయి ఎల్లంపల్లి నుంచి మల్లన్నసాగర్‌కు అదనపు టీఎంసీ నీటిని మళ్లించే పనులు పూర్తికాకుంటే సమస్య ఉత్పన్నం కావడం తద్యం. ఈ పనుల్లో 60 నుంచి 70 శాతం వరకు ఇప్పటికే పూర్తయ్యాయి. సర్జ్‌పూల్‌లు, పంపుహౌస్‌లు, డెలివరీ సిస్టర్న్ లాంటి పనులు 80 నుంచి 90 శాతం జరగగగా మరో రూ.13 వేల కోట్లు ఖర్చు చేస్తే మొత్తం పనులు పూర్తవుతాయని అధికారులు నివేదికలు సమర్పించారు. ప్యాకేజీల వారీగా వివరాలు అందజేయాలని సీఎం సూచించినట్లు సమాచారం. చేయాల్సిన పని, ఇప్పటివరకు జరిగిన పని, భూసేకరణ ఇంకా ఎంత చేయాలి, పెండింగ్ బిల్లుల మొత్తం ఎంత ఉన్నాయి, ప్రస్తుతం పనులు పూర్తి చేయాలంటే వాస్తవంగా ఎంత బడ్జెట్ అవసరం ఇలా అన్ని వివరాలను సమగ్రంగా వారం రోజుల్లో అందజేయాలని ఆదేశించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పనుల పూర్తికి ఆటంకంగా ఉన్న అన్ని రకాల సమస్యలు నివేదికలో ఉండాలని స్పష్టం సీఎం చేసినట్లు తెలిసింది. దీంతో పాటు మల్లన్నసాగర్ దిగువన ఆయకట్టుకు నీటిని సరఫరా చేసే పనులు, కాలువల పనులు, రిజర్వాయర్ల నిర్మాణం ఇలా అన్ని వివరాలను అందజేయాలని సూచించడంతో ఈ వివరాల తయారీలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు నిమగ్నమయ్యారు. నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించకుండా చెప్పొద్దు : ఆదిలాబాద్ జిల్లాలోని తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి వరకు ప్రాణహిత నది నీటిని మళ్లించే పథకం గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి నీటిపారుదల శాఖ అధికారులు మరోసారి పవర్? పాయింట్? ప్రజంటేషన్ ఇచ్చారు. తుమ్మిడిహెట్టి వద్ద నిర్మాణ స్థలం, పూర్తి స్థాయి నీటిమట్టం 150 మీటర్లు లేదా 149 మీటర్లు ఇలా పలు అంశాలపై సోమవారం క్యాబినెట్ సమావేశానికి ముందుగా కన్సల్టెన్సీ సంస్థ, నీటిపారుదల శాఖ అధికారులతో చర్చ జరగ్గా, నిర్మాణ స్థలాన్ని పరిశీలించారా? అని సీఎం ప్రశ్నించినట్లు విశ్వసనీయ సమాచారం. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని నీటిపారుదల శాఖ అధికారులతో చర్చ జరగ్గా, పరిశీలించకుండా చెప్పొద్దని, గాలిలో మేడలు కట్టొద్దని, గత అనుభవాలను చూసి కూడా మళ్లీ అలాగే వ్యవహరిస్తే ఎలా అని కొంతమంది అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. తుది నిర్ణయం తీసుకొని ఇప్పుడు పని ప్రారంభించగలమా? అని ప్రశ్నించగా పర్యావరణ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని అధికారులు ఆయనకు తెలిపారు. ఇప్పటివరకు ఏం చేశారని, పని ప్రారంభించడానికి ముందు అవసరమైన ప్రక్రియ పూర్తి చేయకుంటే పనుల్లో తీవ్ర జాప్యం జరిగి రాష్ట్ర ఆర్థికంపై భారం పడుతుందని, ఈ పరిస్థితిని రానీయొద్దని స్పష్టం చేసినట్లు తెలిసింది.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com